క్లుప్తంగా

క్రీడా విజేతలకు అభినందనలు

ఇచ్ఛాపురం రూరల్: కంచిలి మండలంలో జరిగిన జోనల్ స్థాయి 76వ అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో ఈదుపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబర్చారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు రవిలను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. హెచ్ఎం తమ్మయ్య పాల్గొన్నారు.

బొడ్డేపల్లి విగ్రహావిష్కరణ


రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం జంక్షన్‌లో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పార్లమెంటు మాజీ సభ్యుడు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది. హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. రాజగోపాలరావు జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ఎంపిటిసి పూజారి సత్యం, నాయకులు ఉప్పాడ పూర్ణారావు, సీపాన సోమేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటనకు ఏర్పాట్లు


పారిశుద్ధ్య నిర్వహణ పనుల్ని పర్యవేక్షిస్తున్న డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ తదితరులు

కంచిలి: మండలంలోని మకరాంపురం గ్రామానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 14వ తేదీన రానున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఉద్దానం నీటి పథకం పంప్ హౌస్, ట్యాంకులను సీఎం జగన్ ప్రారంభించనున్నారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీఎం పర్యటించే మార్గంలో మండల అధికారులు పారిశుద్ధ్య పనుల్ని సోమవారం చేపట్టారు. పంప్ హౌస్ పరిసరాలను శుభ్రపరిచారు. పనుల్ని టెక్కలి డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈవోపీఆర్డీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి తులసీరావు ఉన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ పనులు

ఇచ్ఛాపురం రూరల్: తులసిగాం జగనన్న కాలనీలో సోమవారం విద్యుత్ పనులను సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన నిర్వహించారు. కాలనీలో మౌలిక సదుపాయాలు లక్ష్యంగా తాగునీరు, విద్యుత్ పనులు జరుగుతున్నాయని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు తెలిపారు.

వడ్డితాండ్ర వీఆర్వోపై ఫిర్యాదు

సంతబొమ్మాళి: రికార్డులు తారుమారు చేస్తున్న వడ్డితాండ్ర వీఆర్వో కామేశ్వరరావుపై ఇదే పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన సాహుకారి జోగారావు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వడ్డితాండ్ర రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 6/7సీలో 13 సెంట్లు భూమి ఉండగా నాలుగు సెంట్లు మాత్రమే చూపిస్తున్నారని అన్నారు. దర్యాప్తు చేసి న్యాయం చేయాలని కోరారు.

వైద్య శిబిరం నిర్వహణకు స్థల పరిశీలన

కాశీబుగ్గ: ఈ నెల 14వ తేదీన పలాసలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సభాస్థలి, ఇతర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం వైద్యుల బృందం సోమవారం స్థల పరిశీలన చేశారు. రెంటికోట, వెంకటాపురం, అక్కుపల్లి, అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్యాధికారులు టి.సునీల్‌కుమార్, దేవి, శ్యామ్, సాయి, విజయ్, ఎంపీహెచ్ఈవో నారాయణరావు, ఏపీఎన్జీవో అధ్యక్షుడు బోనెల గోపాల్, ప్రసాద్ ఉన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో


మైదానాన్ని పరిశీలిస్తున్న విద్యాశాఖాధికారులు

సోంపేట: సోంపేట ఉన్నత పాఠశాలను డీఈవో కె.వెంకటేశ్వరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల క్రీడా మైదానం ఆక్రమణకు గురవుతోందనే ఫిర్యాదుల నేపథ్యంలో దాన్ని పరిశీలించారు. విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. టెక్కలి ఉపవిద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, విద్యాశాఖాధికారులు జొరాడు, కృష్ణంరాజు, హెచ్ఎం ఎల్.కామేశ్వరరావు ఉన్నారు.


టెక్కలి: ఎండల మల్లన్నకు పూజలు చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు


టెక్కలి: ఎండలమల్లన్నకు పూజలు చేస్తున్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి తదితరులు


టెక్కలి: మండలం రావివలస ఎండల మల్లన్నకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్


కవిటి: పూజలందుకుంటున్న చంద్రశేఖరస్వామి

శంభో శంకరా..

కార్తీకమాసం ఆఖరి సోమవారం, మాసశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మికశోభ నెలకుంది. తెల్లవారుజామునుంచే భక్తులు శివాలయాలకు వెళ్లి అభిషేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శివనామస్మరణతో ఆలయాల పరిసరాలు మారుమ్రోగాయి. భారీగా తరలివచ్చిన భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టెక్కలి మండలం రావివలసలోని ఎండలమల్లికార్జునస్వామిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శాసనసభస్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలి

- మంత్రి సీదిరి అప్పలరాజు


మందస: మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలాస నియోజకవర్గానికి సీఎం ఇచ్చిన హామీ నెరవేరబోతోందన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కంచిబెహరా, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సిందిరి జగన్, నాయకులు గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, యర్రగుంట్ల కృష్ణమోహన్, షాహుకారి మోహనరావు, పత్రి లచ్చయ్య, దువ్వ జగదీష్ పాల్గొన్నారు.

ఘనస్వాగతం పలుకుదాం: సాయిరాజ్


సోంపేట: మాట్లాడుతున్న సాయిరాజ్

సోంపేట: జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలుకుదామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. సోంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాల్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ చైర్మన్ పి.రాజ్యలక్ష్మి, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, పార్టీనాయకులు బుద్దాన శ్రీకృష్ణ, శిలగాన భాస్కరరావు, కడియాల ప్రకాష్ పాల్గొన్నారు.

పలాస: సీఎం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ కోరారు. ఈ మేరకు బ్రాహ్మణతర్లా గ్రామంలో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు.

కాశీబుగ్గ: ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా గొర్రెల, మేకలు పెంపకదారుల సహకార సొసైటీ అధ్యక్షుడు రాపాక చిన్నారావు అన్నారు. పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభాస్థలిని పరిశీలించి మాట్లాడారు. పలాస-కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ ఉన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. నువ్వలరేవులో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకే తలమానికంగా నిలిచిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రిసెర్చ్ సెంటర్‌తో పాటు రూ. 700 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టులను సీఎం ప్రారంభిస్తారన్నారు.

మందస: సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లుండ, డిమిరియా, ఉమాగిరి గ్రామాల్లో నాయకులు పర్యటించారు. వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, సర్పంచ్ శ్రీకావ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిస్టు బాపూజీ, బాడ జగన్నాయకులు ఉన్నారు.

వజ్రపుకొత్తూరు: గోవిందపురం, కొమరల్తాడ, కొండవూరు, రెయ్యిపాడు, పెద్దబడాం పంచాయతీల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు, సర్పంచ్‌లు సమావేశాలు నిర్వహించి ముఖ్యమంత్రి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మద్దిల హరినారాయణ, కర్ని శ్రీను, సర్పంచ్‌లు కొల్లి భాస్కరరావు, చింత రాజు పాల్గొన్నారు.

వరి చేను తరలింపునకు మార్గం కల్పించాలి

- సబ్ కలెక్టర్ స్పందనలో రైతుల వినతి


వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్

టెక్కలి: టెక్కలి మండలం తిర్లంగి సమీపంలో పెద్ద తామర చెరువు దిగువున ఉన్న పంట పొలాలకు చెందిన వరి చేను తరలించేందుకు రైల్వే ట్రాక్ మీద నుంచి మార్గం కల్పించాలని రైతులు బి.బలుసాకు, వి.మధుకేశ్వర్రావు, గోవిందరావు తదితరులు కోరారు. ఈ మేరకు టెక్కలిలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో సబ్ కలెక్టర్ నూరుల్ కమార్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ వారం స్పందన విభాగానికి 56 వినతులు అందాయి. టెక్కలి గ్రామ సచివాలయం-4 పరిధిలో మంజూరు చేసిన జగనన్న లేఅవుట్‌లో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని ఎంపీటీసీ సభ్యురాలు పి.హేమలత, వార్డు సభ్యుడు డి.ధర్మారావు విన్నవించారు. తన పిల్లల చదువు నిమిత్తం కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని పట్టణానికి చెందిన బరాటం కల్యాణి విన్నవించారు. తనకు చెందిన పంట పొలాలన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోటబొమ్మాళి మండలం వరహాలపేట గ్రామానికి చెందిన సుదునపల్లి మల్లేష్ ఫిర్యాదు చేశారు. తనకు ప్రభుత్వం ఇచ్చిన డీపట్టా స్థలాన్ని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయాలని చూస్తున్నారని చాపరా గ్రామానికి చెందిన శిష్టు లక్ష్మి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తనకు మంజూరు చేసిన డీపట్టా పంట పొలంలో సర్వే నిర్వహించినప్పటికీ రికార్డుల్లో నమోదు చేయలేదని సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన నారా నారాయణరావు విన్నవించారు.

దేవుని ఆశీర్వాదం ప్రతిఒక్కరికీ కలగాలి

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


కొవ్వొత్తు వెలుగును చూపుతున్న మంత్రి అప్పలరాజు తదితరులు

మందస: దేవుని ఆశీర్వాదం ప్రతిఒక్కరికీ కలగాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. క్రిస్మస్ ఐక్యతకు ప్రతీకన్నారు. అందరూ కలిసి వేడుకలు చేసుకోవడంలో ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనేక రూపాల్లో దేవుడుని కొలుస్తున్నప్పటికీ దేవుడొక్కడేనన్నారు. మానవత్వం, మనిషి, మానవత్వం బోధించే గ్రంథాలను ప్రేమిస్తానన్నారు. మతం అంటే మన జీవిత విధానానికి సంబంధించినదన్నారు. కాంతిని మనం దేవుడిగా చూస్తామని, కొవ్వొత్తు దీనికి సంకేతమన్నారు. క్రైస్తవ సంగీత బృందం చేసిన పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. శ్రీకాకుళం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు డీఎస్‌వీఎస్ కుమార్, ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు అన్వేష్, మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ఎస్.ఇశ్రాయేలు, ఎస్.జాయిప్రసాద్, ఎస్.చిరంజీవులు, పాస్టర్లు ఎస్.సింహాద్రి, డి.శ్రీకర్ పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- కోటబొమ్మాళిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి:

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోసకారి వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్ద తు పలకాలని కోరారు. కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలోని కరణాలవీధి, రెడ్డిక వీధుల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. అలాగే నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు సూచించిన వారికే సంక్షేమ పథకాలు వర్తించేవని.. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా చేరువ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, నాయకులు దువ్వాడ హైంధవి, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, రాంపా తృని శివారెడ్డి, సుంకరి జనార్దనరావు, రెడ్డి లక్ష్మణ, బొద్దు వెంకటరమణ, తర్ర కామినాయుడు, దాసరి మోహనరావు, డబ్బీరు ప్రదీప్, బొద్దు చెంచులు, బొద్దు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు, జేసీఎస్ కన్వీనర్లు ఎస్.నారాయణరావు, అక్కురాడ సురేష్, తోట సింహాచలం, డీలర్ కృష్ణారావు ఉన్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ


నందిగాంలో ప్రగడ కృష్ణస్వామి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే కృష్ణదాస్ తదితరులు

టెక్కలి: నందిగాం మండలంలో ఇటీవల పలువురు మృతి చెందారు. దీంతో ఆయా కుటుంబాలను రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. నందిగాంలో ప్రగడ కృష్ణస్వామి, పెంటూరు గ్రామానికి చెందిన పిన్నింటి మనోజ్‌కుమార్, అట్టాడ ప్రభాకర్‌నాయుడు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. పరామర్శలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కురమాన బాలకృష్ణ, నాయకులు జె.జయరాం, ఎ.విష్ణుఉన్నారు.

బొట్టుపెట్టి..ఆహ్వానించి..


టెక్కలిపట్నంలో మహిళకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న సర్పంచ్ పానిల పద్మావతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 14వ తేదీన పలాసలో నిర్మించిన కిడ్నీ పరిశోధన కేంద్రం ప్రారంభానికి విచ్చేస్తున్నారు. దీంతో సీఎం పర్యటనకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ మహిళా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు గ్రామాల్లో పర్యటిస్తూ మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్నారు. కాశీబుగ్గ-పలాస మున్సిపాలిటీలో సోమవారం ఈ దృశ్యాలు కనిపించాయి.

-కాశీబుగ్గ

అభివృద్ధి ప్రదాత సీఎం జగన్


వజ్రపుకొత్తూరు రూరల్: మెట్టూరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉదయ్‌కుమార్, అధికారులు


సోంపేట: సిరిమామిడిలో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్


కోటబొమ్మాళి: మండలం పెద్దబమ్మిడ్డిలో సంక్షేబోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు తదితరులు


మందస: లోహరిబందలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ప్రజాప్రతినిధులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధి వివరించారు. ఇందుకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని ప్రజలను కోరారు.


కవిటి: నెలవంకలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


సంతబొమ్మాళి: దండుగోపాలపురంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి


కంచిలి: పురుషోత్తపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి


నందిగాం: రథజనబొడ్డపాడులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, మండల కన్వీనర్ ఫాల్గుణరావు


టెక్కలి: గోపినాధపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్యం తదితరులు

సంక్షిప్తంగా...

భవనాల మరమ్మతులకు సహకారం

వజ్రపుకొత్తూరు: మండలంలోని పలుచోట్ల పాత భవనాలకు మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ కోరారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్ని శాఖ అధికారులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ, సామాజిక, పాఠశాల, తఫాన్ భవనాల మరమ్మతుల కోసం ప్రభుత్వం నాడు-నేడు ఫేజ్-2బీలో 43 పనులకు సుమారు రూ. 80 లక్షల మంజూరు చేశారు. ఆ పనులను చేపట్టేందుకు ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారుల నుంచి అభ్యంతరాలు ఉండడంతో వారి అనుమతితో అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అంతా అభిప్రాయపడ్డారు. దీంతో పనులు చేపట్టేందుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఎంపీడీవో అన్నారు.

వికసిత్ భారత్‌పై అవగాహన

టెక్కలి: కేంద్రప్రభుత్వం అమలు చేసిన వికసిత్ భారత్-2024 కార్యక్రమంపై సోమవారం టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాలకు చెందిన కెరీయర్ గైడెన్స్ సెల్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

సోంపేట: సోంపేట ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆక్రమణలను తొలగించాలని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద కోరారు. ఈ మేరకు పలాస ఆర్డీవో భరత్ నాయక్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మైదానం ఆక్రమణకు గురవుతుండడంతో విద్యార్థులు, క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి మైదానం ఆక్రమణలకు అడ్డుకట్టవేయాలని కోరారు. పలాసపురం సర్పంచ్ జోగారావు, ఎంపీటీసీ సభ్యులు ధర్మారావు, రమణ ఉన్నారు.

